**ముఖ్యమంత్రి కార్యాలయము**

**తెలంగాణ ప్రభుత్వం**

**పత్రికా ప్రకటన** **తేది: 06-07-2016**

అణగారిన, నిర్లక్ష్యానికి గురైన వర్గాల గొంతుకగా మారి, వారి జీవన ప్రమాణాల్లో మార్పురావడానికి కారణమైన బాబు జగ్జీవన్ రామ్ భారతజాతి గర్వించదగిన నాయకుడని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అన్నారు. మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను స్మరించుకున్నారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి విశేష కృషి చేసిన బాబుజీ ప్రజాస్వామ్య బద్ధంగా హక్కుల సంరక్షణకు, సమానత్వ సాధనకు కృషి చేసి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**